క్లుప్తంగా

వైభవంగా పందిరి రాట



పందిరి రాట వేస్తున్న దృశ్యం

రణస్థలం: కమ్మసిగడాం జాతర ఈ నెల 18 నుంచి 20వ తేదీ వరకు జరగనున్న నేపథ్యంలో మహాలక్ష్మి తల్లికి శుక్రవారం పందిరి రాట వేశారు. జాతరకు మూడు రోజుల ముందు ప్రతి ఏటా రథసప్తమి రోజు కల్యాణ రాట మేయడం ఆనవాయితీగా వస్తుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. 18వ తేదీ రాత్రి 10.05 గంటలకు మహాలక్ష్మి తల్లి, గురప్ప దొరల కల్యాణం ఉంటుందన్నారు. అనంతరం మూడు రోజులపాటు నిర్వహించనున్న జాతర ఏర్పాట్లపై సమీక్షించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి నడుకుదిటి ఈశ్వరరావు, ఉపాధ్యక్షుడు వెలిచేటి రామకృష్ణ, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

గీత కార్మికులను ఆదుకోవాలి



మాట్లాడుతున్న కోటేశ్వరరావు

రణస్థలం: కల్లు గీత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలని గీత కార్మికుల సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దుబ్బ కోటేశ్వరరావు అన్నారు. జే.ఆర్.పురంలో ప్రమాదవశాత్తు చెట్టుపై నుంచి జారిపడి కాలు విరిగిన ముడసల శ్రీనును శుక్రవారం పరామర్శించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సంప్రదాయ కల్లు గీత వృత్తిని నమ్ముకున్న కార్మికులను ప్రభుత్వమే ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గీత సంఘం నాయకులు ఉన్నారు.

కేంద్ర ప్రభుత్వానివి ప్రజావ్యతిరేక విధానాలు



బైక్ ర్యాలీ చేస్తున్న కార్మిక సంఘాల నాయకులు

రణస్థలం: కేంద్ర ప్రభుత్వం కార్మిక, కర్షక ప్రజావ్యతిరేక విధానాలు విడనాడాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు సీహెచ్ అమ్మన్నాయుడు అన్నారు. దేశవ్యాప్త నిరసనలో భాగంగా మండలంలోని పైడిభీమవరం నుంచి రణస్థలం వరకు శుక్రవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం రణస్థలంలోని రామతీర్థాల కూడలిలో నిరసన చేపట్టారు. కార్మికుల సమస్యలను ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో వివిధ యూనియన్ల నాయకులు పాల్గొన్నారు.

వేణుగోపాలుని కల్యాణోత్సవానికి పందిరి రాట



పందిరిరాట వేస్తున్న దృశ్యం

గార: శాలిహుండం కొండపైనున్న కాళీయ మర్ధన వేణుగోపాలస్వామి కల్యాణోత్సవంలో భాగంగా శుక్రవారం ఉదయం పందిరి రాట కార్యక్రమం ఘనంగా జరిగింది. మాఘ పౌర్ణమి నాడు కొండపై కల్యాణోత్సవం నిర్వహిస్తారు. ఆలయ ట్రస్టీ సుగ్గు మధురెడ్డి దంపతులు, సుగ్గు గోపాలకృష్ణ దంపతులు పూజల్లో పాల్గొన్నారు. అర్చకులు మహేంద్రాడ సాయిశర్మ, ముత్తయిదువులు, అర్చకులు వేద మంత్రాల మధ్య రాట వేశారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్‌సీపీ లీగల్ సెల్ సభ్యులకు అభినందనలు

శ్రీకాకుళం పాతబస్టాండ్: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ నూతన కమిటీలో జిల్లా కేంద్రంలోని పలువురు న్యాయవాదులకు స్థానం లభించడంపై బార్ ప్రతినిధులు శుక్రవారం హర్షం వ్యక్తం చేశారు. వైఎస్ఆర్ సీపీ లీగల్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా శ్రీకాకుళం బార్ అసోసియేషన్ సభ్యుడు, న్యాయవాది పిట్టా దామోదరరావు, కార్యదర్శిగా టెంకాల బాలకృష్ణ, సంయుక్త కార్యదర్శులుగా పొన్నాడ వెంకటరమణరావు, ఆరంగి లక్ష్మీపతిలను నియమించడం పట్ల అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ని సూర్యారావు, ప్రధాన కార్యదర్శి పొన్నాడ రాము, ఉపాధ్యక్షులు గొంటి చంద్రమౌళి అభినందనలు తెలిపారు.

తపాలా ఉద్యోగుల ఆందోళన



శ్రీకాకుళం అర్బన్: తపాలా ఉద్యోగులకు 8వ వేతన సవరణ వెంటనే అమలు చేయాలని తపాలా ఉద్యోగుల సంఘం ప్రతినిధులు డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య పిలుపు మేరకు శుక్రవారం శ్రీకాకుళంలోని ప్రధాన తపాలా కార్యాలయం వద్ద ఉద్యోగులు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఉత్సవ వైభవం

రథసప్తమి సందర్భంగా అరసవల్లిలో సూర్యనారాయణ స్వామిని దర్శించుకునేందుకు భక్తులు పోటెత్తారు. శుక్రవారం వేకువజాము నుంచి రాత్రి 10 గంటల వరకు భారీగా జనం తరలివచ్చారు. ప్రత్యక్ష దైవాన్ని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

-అరసవల్లి/శ్రీకాకుళం/శ్రీకాకుళం క్రైమ్/కల్చరల్/న్యూకాలనీ/అర్బన్/పీఎన్‌కాలనీ/పాతబస్టాండ్/శ్రీకాకుళం రూరల్



పీఎన్‌కాలనీలోని వరసిద్ధి వినాయక ఆలయంలో ఆదిత్యునికి ప్రత్యేక అలంకరణ



బలగ హరేరామ మందిరంలో సూర్యునికి నైవేద్యం సమర్పిస్తున్న భక్తులు



శర్వాణి విద్యాలయ అధినేత అంధవరపు సూరిబాబు ఆధ్వర్యంలో భక్తులకు స్నాక్స్ వితరణ



శుక్రవారం రాత్రి 7:30 గంటల సమయంలో పెట్రోల్ బంక్ సమీపంలో భక్తుల రద్దీ



ఆదిత్యుని సన్నిధిలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ ఆర్.సన్యాసినాయుడు



రోటరీక్లబ్ ప్రతినిధి గీతాశ్రీకాంత్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



అధికారులతో మాట్లాడుతున్న కమిషనర్ తమీమ్ అన్సారియా



కమాండ్ కంట్రోల్ రూమ్‌లోని మానిటర్లను పరిశీలిస్తున్న ఎస్పీ రాధిక



సూర్యనారాయణ సన్నిధిలో బాలల హక్కుల కమిషన్ చైర్మన్ గొండు సీతారాం



ఎచ్చెర్ల క్యాంపస్: ఎస్ఎంపురం ఆర్జీయూకేటీ క్యాంపస్‌లో సూర్యనమస్కారాలు చేస్తున్న అధ్యాపకులు, విద్యార్థులు



శ్రీకాకుళం జిల్లా హోటల్స్ అసోసియేషన్స్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం



లయన్స్‌క్లబ్ శ్రీకాకుళం హర్షవల్లి ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాదవితరణ



శ్రీధర్మశాస్త సన్నిధానం ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు బరాటం సంతోష్ గురుస్వామి ఆధ్వర్యంలో అన్నదానం



విశ్వహిందూపరిషత్ ఆధ్వర్యంలో ప్రసాద వితరణ



రెడ్‌క్రాస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వీల్‌చైర్ సేవలు అందిస్తున్న వలంటీర్లు



ఆదిత్యా వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం



సత్యసాయి సేవాసంస్థల ఆధ్వర్యంలో పాదరక్షలు భద్రపరుస్తున్న దృశ్యం



ఆర్‌కే స్టోర్ ఆధ్వర్యంలో 30 వేల మందికి అన్నదానం



లయన్స్‌క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

సీఎం జగన్‌తోనే అభివృద్ధి సాధ్యం



జగన్నాథవలసలో శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

- ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్

జి.సిగడాం: ప్రతి పల్లెనూ అన్ని విధాలా అభివృద్ధి చేయడమే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. జగన్నాథవలస–కొయ్యానపేటకు రూ.1.13 లక్షలతో చేపట్టనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శుక్రవారం శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ 75 ఏళ్ల క్రితం గాంధీజీ కలలు కన్న గ్రామస్వరాజ్యాన్ని ఇప్పుడు చూస్తున్నామన్నారు. తమ ప్రభుత్వం విద్య, వైద్యం, వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతీ సంక్షేమ పథకం ప్రజలకు చేరువయ్యేలా అధికారులు, ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పీఐయూ డీఈఈ పి.ధర్మారావు, ఏఈఈ పోలినాయుడు, మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితుడు మీసాల వెంకటరమణ, జెడ్పీటీసీ సభ్యుడు కాయల రమణ, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మక్క వెంకటిసాయి, సర్పంచ్‌లు బాణాన సూర్యనారాయణ, మావిడి శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యుడు పెద్ది శ్రీనివాసరావు, జేసీఎస్ కన్వీనర్ డోల వెంకటరమణ, పీఏసీఎస్ చైర్మన్ ఎర్నేన ప్రకాశరావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

లోకేష్ మాటలు ప్రజల నమ్మరు..

సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను చూసి టీడీపీ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారని ఎమ్మెల్యే కిరణ్‌కుమార్ అన్నారు. కొయ్యానపేటలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలతో మాట్లాడారు. లోకేష్ నిర్వహిస్తున్న శంఖారావం సభలు ప్రజలను మోసం చేయడానికేనని అన్నారు. రాష్ట్రంలో 2014 ఎన్నికల ముందు టీడీపీ నాయకులు ప్రజలకు 690 హామీల ఇచ్చారన్నారు. వీటిలో ఇంటికోక ఉద్యోగం, నిరుద్యోగలకు ప్రతీ నెల రూ.3 వేల చొప్పన గౌరవభృతి అమలు చేయలేదన్నారు. ఎన్నికల్లో గెలవలేకపోయిన లోకేష్‌కు మంత్రి పదవి దక్కిందన్నారు. ప్రజలను మళ్లీ మోసం చేయడానికి టీడీపీ నాయకులు లేనిపోని ప్రచారాలు చేస్తున్నారని, వీటిని వైఎస్సార్‌సీపీ శ్రేణులు కలిసికట్టుగా తిప్పికొట్టాలన్నారు.

వైభవంగా కలశ శోభాయాత్ర



ఉత్సవ రథంతో ఊరేగింపు



శోభాయాత్రలో పాల్గొన్న మహిళలు

గార: మండలంలోని జొన్నలపాడు కాలనీలో రామమందిర ప్రతిష్టాపన మహోత్సవాల్లో భాగంగా శుక్రవారం సాయంత్రం కలశ శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. సీతారామచంద్రమూర్తులు, లక్ష్మణ, ఆంజనేయస్వామి ప్రతిష్టా విగ్రహాలను ప్రత్యేక వాహనంలో ఉంచి ఊరేగించారు. ముందుగా కోలాటం ప్రదర్శన జరగ్గా, వందలాది మహిళలు అమృత కలశాలతో వెంట నడిచారు. శనివారం ఉదయం విఘ్నేశ్వర పూజతో ప్రారంభమై, మండప ఆరాధనలు, నీరాజన మంటపాలు జరుగుతాయని కమిటీ సభ్యులు తెలిపారు. శని, ఆదివారాల్లో ప్రత్యేక పూజలు, హోమాలు, సోమవారం ఉదయం యంత్ర స్థాపన, విగ్రహ దర్పణ దర్శనం, ప్రతిష్ట, నిజరూప దర్శనం, శాంతి కల్యాణం, భారీ అన్నసమారాధన జరుగుతుందని పేర్కొన్నారు.

ఫ్లై ఓవర్ నిర్మాణం వద్దని విజ్ఞప్తి



ఎమ్మెల్యే కిరణ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేస్తున్న కమిటీ సభ్యులు

రణస్థలం: మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై ఫ్లై ఓవర్ నిర్మాణానికి గ్రామస్తులంతా పూర్తిగా వ్యతిరేకిస్తున్నారు. మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌మార్‌కు ఫ్లై ఓవర్ వ్యతిరేక కమిటీ సభ్యులు శుక్రవారం కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. గతంలో 45 మీటర్లకు మాత్రమే ఫ్లై ఓవర్ వేసేందుకు సర్వే చేశారన్నారు. రెవెన్యూ, ఎన్‌హెచ్ఐ అధికారులు మరలా సర్వే చేసి 50 మీటర్లకు మార్కింగ్ వేస్తున్నారన్నారు. ఇళ్లు, వ్యాపార భవనాలు నష్టపోతాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇరవై ఏళ్ల క్రితం రహదారి నిర్మించినప్పుడు నష్టపోయామన్నారు. ఇప్పుడిప్పుడే గ్రామం కోలుకుంటుందని, మళ్లీ భవనాలు కూల్చివేస్తే తీవ్ర నష్టం కలుగుతుందన్నారు. ఫ్లై ఓవర్ ప్రతిపాదనను విరమించుకుని ప్రత్యామ్నాయ ఆలోచన చేయాలన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో జే.ఆర్.పురం సర్పంచ్ బవిరి రమణ, వైస్ ఎంపీపీ రాయపురెడ్డి భుజంగరావు, కమిటీ సభ్యులు తిరుపతిరాజు, పిన్నింటి సత్యంనాయుడు, గుప్తా, మింద్రాన రామారావుపాల్గొన్నారు.

ఆకట్టుకున్న సూర్యనమస్కారాల ప్రదర్శన



సూర్యనమస్కారాలు చేస్తున్న మహిళలు

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని విశాఖ బి కాలనీలోని షిరిడిసాయి మందిరం యోగా హాలులో శుక్రవారం రథసప్తమి సందర్భంగా 108 మంది మహిళలు సూర్యనమస్కారాల ప్రదర్శన నిర్వహించారు. యోగా గురువు రామారావు ఆధ్వర్యంలో అద్భుతంగా సూర్యనమస్కారాలు చేశారు.

ఇంటర్ విద్యార్థి అదృశ్యం



పవన్ కుమార్

రణస్థలం: నారువ గ్రామానికి చెందిన ఇంటర్మీడియెట్ విద్యార్థి బుచ్చ పవన్‌కుమార్ అదృశ్యమైనట్లు తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు జే.ఆర్.పురం హెడ్ కానిస్టేబుల్ శుక్రవారం తెలిపారు. ఈ నెల 14న విజయనగరంలోని కళాశాలకు వెళ్తానని ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఎవరికైనా ఆచూకీ తెలిస్తే ఫోన్ 99892 53515 నంబర్‌కు తెలియజేయాలన్నారు.

నేడు మండల సమావేశం

ఎచ్చెర్ల క్యాంపస్: ఎచ్చెర్ల మండల సర్వసభ్య సమావేశం శనివారం ఉదయం 10.30 గంటలకు నిర్వహించనున్నారు. ఈ మేరకు ఇన్‌చార్జి ఎంపీడీఓ పీవీఎస్ రామ్మోహన్ శుక్రవారం తెలిపారు. ఈ సమావేశం ఎంపీపీ మొదలవలస చిరంజీవి అధ్యక్షతన జరుగుతుందన్నారు. అధికారులు, సభ్యులు పాల్గొనాలని కోరారు.

సామూహిక కుంకుమ పూజలు



కుంకుమ పూజలు చేస్తున్న మహిళలు

శ్రీకాకుళం కల్చరల్: బలగ నాగావళి తీరంలో ఉన్న బాలత్రిపుర కాలభైరవ పీఠం దేవాలయంలో శుక్రవారం సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. రాజశ్యామల నవరాత్రి ఉత్సవాలలో భాగంగా పీఠం నిర్వాహకులు గణేష్ గురుజీ ఆధ్వర్యంలో కుంకుమార్చనలు, రాజశ్యామల యంత్ర పూజలు, హోమాలు జరిపించారు.

బీఎస్ఎన్ఎల్ ఉద్యోగుల నిరసన



నిరసన వ్యక్తం చేస్తున్న బీఎస్ఎన్ఎల్ ఉద్యోగులు

శ్రీకాకుళం అర్బన్: బీఎస్ఎన్ఎల్ సంస్థను పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందని బీఎస్ఎన్ఎల్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాతల గోవర్ధనరావు, పోలాకి వెంకటరావులు అన్నారు. బీఎస్ఎన్ఎల్ ఈయూ ఆలిండియా పిలుపులో భాగంగా శుక్రవారం దేశవ్యాప్త సమ్మె సందర్భంగా శ్రీకాకుళంలోని సంచార భవన్ వద్ద బీఎస్ఎన్ఎల్ ఈయూ నాయకులు, ఉద్యోగులు తమ నిరసన తెలిపారు. కార్యక్రమంలో బీఎస్ఎన్ఎల్ ఈయూ నాయకులు ఇర్రి ఆదినారాయణ, ఎస్.అభిమన్యు, కె.గోపాలరావు, హెచ్.జగన్నాయకులు, వి.శ్రీనివాసరావు, పంచిరెడ్డి రమణ, డి.శ్రీనివాసరావు, చరణ్ పాల్గొన్నారు.

కిల్లిపాలెం విద్యార్థి ప్రతిభ



ప్రాజెక్టుతో ధనుంజయ్

టెక్కలి: టెక్కలి ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలలో ఇటీవల నిర్వహించిన 11వ జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో భాగంగా ఇన్‌స్పైర్ మనాక్ సైన్సు ప్రాజెక్టుల్లో 16 ప్రాజెక్టులు రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యాయి. అందులో శ్రీకాకుళం రూరల్ మండలం కిల్లిపాలెం జెడ్పీ హైస్కూల్‌కు చెందిన పదో తరగతి విద్యార్థి గొలివి ధనుంజయ్ రూపొందించిన లాట్ బేస్డ్ స్మార్ట్ అగ్రికల్చర్ మానిటరింగ్ సిస్టమ్ కూడా ఒకటి. వ్యవసాయం కేవలం వృత్తి కాదని, ఒక ఉద్యోగంగా యువత దృష్టి సారించేందుకు వీలుగా సాంకేతిక పరిజ్ఞానంతో సేద్యం చేయడంపై గైడ్ టీచర్ నడిమింటి సుధారాణి సహకారంతో ఈ ప్రాజెక్టు రూపొందించినట్లు ధనుంజయ్ తెలిపారు.